MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



GHMC
hmda Growing Global
TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

సోమవారం 13-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కరుణించని వానమ్మ..



- జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- చిరుజల్లులే తప్ప జాడ లేని భారీ వర్షం
- జిల్లాలో 11.55 మీటర్ల లోతుకు పడిపోయిన భూగర్భ జలాలు
- జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు లక్ష్యం
- జిల్లాలో ముదురుతున్న నారుమడులు
- ఖరీఫ్ సాగుపై కరువు మేఘాలు

**(క్రైమ్ మిర్రర్),సిరిసిల్ల) :** అన్నదాతలు ఆకాశం వైపు దీనంగా చూస్తుంటే.. వానమ్మకు బ్రేక్ పడింది. తెలంగాణ వ్యాప్తంగా రుతుపవనాల విరామ దశ (మాన్‌సూన్ బ్రేక్) ప్రారంభమైంది. వర్షాకాలం మొదలైన తర్వాత కొన్ని రోజులపాటు హఠాత్తుగా వర్షాలు పడకుండా ఆగిపోవడాన్ని మాన్‌సూన్ బ్రేక్‌గా భావిస్తారు. రుతుపవనాల ద్రోణి హిమాలయాల వైపు కదిలినప్పుడు ఈ విరామం ఏర్పడి మినీ సమ్మర్‌గా మారుతుంది. పగటి ఉష్ణోగ్రతలు 36 గరిష్ఠ డిగ్రీల వరకు ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో తల్లడిల్లుతున్న రైతులకు ఎల్‌నినో ప్రభావానికి తోడు మాన్‌సూన్ బ్రేక్ మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 40 రోజులు దాటిపోయినా


# పటాన్‌చెరు బీఆర్ఎస్ గడ్డ..
# వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

- ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి..
- రెండు లక్షల సభ్యత్వాన్ని కేసీఆర్‌కు బహుమతిగా అందిస్తాం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



5లో





# 16 నుంచి ఆషాఢ బోనాలు

మెహిదీపట్నం,జూలై 12: తెలంగాణ ఆషాఢ మాసం బోనాలు గోల్కొండ కోటలో జగదాంబిక ఎల్లమ్మ మహంకాళి ఆలయంలో ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. లంగర్‌హౌస్ చౌరస్తాలో గోల్కొండ కోట బోనాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఆషాఢ మాసం తొలి బోనాన్ని లంగర్‌హౌస్‌లో ప్రారంభిస్తారు. తొలుత అమ్మవారికి బంగారు బోనం,పట్టువస్త్రాలను సమర్పిస్తారు. అనంతరం తొట్టెలను గోల్కొండ కోటపై ఉన్న జగదాంబిక ఎల్లమ్మ ఆలయం వరకు ఊరేగించి అమ్మవారికి సమర్పిస్తారు.

# ఓటర్ జాబితాలో సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆటో ఓటర్ ప్రచారాన్నికి జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి జూలై12 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మండల కేంద్రంలో సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పించి విజయవంతం చేయాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు, ఓటరు జాబితాలో పేరు లేకపోయిన వారు, చిరునామా మార్పు, పేరు లేదా ఇతర వివరాల సవరణ, తొలగింపు వంటి సేవలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా పొందవచ్చని తెలిపారు. ఓటరు జాబితా పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ప్రజలకు ఈ కార్యక్రమంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ చేపట్టిన ఆటో ప్రచారం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి వార్డు, ప్రతి వీధి, ప్రతి కాలనీకి ఈ ప్రచారం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, బాధ్యతాయుతమైన ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం తప్పనిసరి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, నాయకులు యుగంధర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, సత్యనారాయణ, మల్లేష్, రామన్ గౌడ్, రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కరుణించని వానమ్మ



చిరుజల్లుల తప్ప భారీ వర్షం లేక జిల్లాలో సాగు పనులు మందకొడిగానే సాగుతున్నాయి. జిల్లాలో పత్తి సాగు మినహా వరి సాగు అంతగా ముందుకు కదలడం లేదు. వర్షాలు కురుస్తాయని భావించిన అన్నదాతలు పత్తి విత్తనాలు వేసుకొని ట్యాంకర్లతో నీటిని పోస్తూ విత్తనాలు మొలకెత్తేలా, మొలకెత్తిన మొక్కలను కాపాడుకోవడానికి తంటాలు పడుతున్నారు. నైరుతి వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు మరింత అడుగంటిపోతున్నాయి. జిల్లాలో 40 రోజుల్లో 186.8 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి 139.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. 25 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం ఉంది. జిల్లాలోని 13 మండలాల్లో రుద్రంగి, చందుర్తి, వేములవాడ రూరల్, బోయినపల్లి, సిరిసిల్ల, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి ఇల్లంతకుంట, వేములవాడ, కోనరావుపేట, గంభీరావుపేట మండలాల్లో లోటు వర్షపాతం నమోదయింది. జిల్లాలో సరాసరి 11.55 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. వేములవాడ అర్బన్ మండలంలో 20.17 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. భారీ వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులు, కుంటలు చెరువులు వెలవెలబోతున్నాయి. ఆయకట్టుదారుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

**అన్నదాతల ఆశలకు బీటలు**

ఖరీఫ్ సాగుపై అన్నదాతల ఆశలకు వర్షాభావ పరిస్థితులు బీటలు వేశాయి. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా వేసింది. ఎల్‌నినో ప్రభావంతో పంటల సాగు అగమ్యగోచరంగా మారింది. తొలకరి జల్లులకే పత్తి సాగుకు విత్తనాలు వేసుకున్న రైతులు మొలకెత్తని విత్తనంతో నిరాశపడుతున్నారు. మరోవైపు వర్షాలు లేకపోవడంతో వరి సాగుపై రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఒకవైపు నారు మడి ముదిరిపోతుంటే మరోవైపు నాట్లు వేయడానికి రైతులు సందిగ్ధంగానే ఉన్నారు. జిల్లాలో ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం రైతులు పత్తి విత్తనాలు మాత్రం వేసుకున్నారు. జిల్లాలో ఈసారి 47120 ఎకరాల పత్తి సాగు అంచనాలో ఇప్పటివరకు 46 వేల 2590 ఎకరాలు సాగు చేసారు. జిల్లాలో మొక్కజొన్న 1350 ఎకరాలు, పెసర 10 ఎకరాలు, కందులు 180 ఎకరాల్లో వేశారు. జిల్లాలో ఇప్పటివరకు ఆశించిన మేరకు ఖరీఫ్ సాగు కాలేదు కేవలం పత్తి సాగు మాత్రమే చివరి దశకు వచ్చింది.



# వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

**కోదాడ, జూలై 12 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలో యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర సాధనే విజయానికి పునాది అని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడలోని ఈషా ఇన్‌స్పైర్ భవనంలో ప్రారంభమైన ఓజీ ఫిట్‌నెస్ స్టూడియోను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణకు వ్యాయామం ఎంతో అవసరమని, యువతతో పాటు మహిళలు, ఉద్యోగులు కూడా ప్రతిరోజూ కొంత సమయం శారీరక దృఢత్వానికి కేటాయించాలని సూచించారు. ఆరోగ్యకరమైన శరీరం, దృఢమైన మనసు ఉంటేనే సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. స్టూడియో నిర్వాహకులు కోదాడ ను ఫిట్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. వ్యాయామం కేవలం శరీరాకృతికే కాకుండా ఆత్మవిశ్వాసం, మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణను పెంపొందిస్తుందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, టిపీసీసీ డెలిగేట్ లక్ష్మీ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్ జానీ, కౌన్సిలర్ లు, స్టూడియో నిర్వాహకులు ఆలేటి రాంబాబు ,కొత్తపల్లి సురేష్, హుస్సేన్ , నవీన్ ,మరియు ఫిట్‌నెస్ ట్రైనర్లు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

# కళ్లెదుటే మాన్సూన్ దోపిడీ..

## అయినా హైడ్రా మౌనం

ప్రజాధనం వృథా అవుతుందని తెలుసు... నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని గమనిస్తూనే ఉన్నారు..కిందిస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారి వరకు అంతా స్పష్టంగా కనిపిస్తోంది. అయినా సరే, అందరిదీ ఒకే మౌనం! కళ్లెదుట మాన్‌సూన్ అత్యవసర పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం, నిబంధనల ఉల్లంఘనలు స్పష్టంగా కనిపిస్తున్నా చర్యలు శూన్యం. పనుల పర్యవేక్షణ లేదు, కార్మికుల హాజరుపై స్పష్టత లేదు. కేవలం జియో మ్యాపింగ్ ఫొటోలతోనే అంతా సజావుగా సాగుతోందంటూ మభ్యపెడుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఒక్కో సర్కిల్‌లో దాదాపు రూ. 50 లక్షల ప్రజాధనం గోల్‌మాల్ అవుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవంగా టెండర్ నిబంధనల ప్రకారం వర్షాకాలం ఐదు నెలల పాటు మూడు షిఫ్టుల్లో ఎంఈటీ బృందాలు క్షేత్రస్థాయిలో ఉండి అన్ని పనుల్లో నిమగ్నం కావాలి. కానీ చాలా చోట్ల వర్షం పడిన సందర్భాల్లో మాత్రమే క్షేత్రస్థాయిలో కనబడుతున్నారు. ఈ నేపథ్యంలోనే కార్మికుల హాజరు, పనుల పర్యవేక్షణ, సమస్యల పరిష్కారంపై సంబంధిత సిబ్బందిని సంప్రదిస్తే మాకు తెలియదని చెప్పడం కొసమెరుపు. ఎంఎంసీ పరిధిలోని ఓ సర్కిల్‌లో 6 డివిజన్లు ఉన్నాయి. డివిజన్‌కు 4 గురు చొప్పున 72 మంది మాన్‌సూన్ కార్మికులు పనిచేయాల్సి ఉంది. మూడు షిఫ్టులు అంటే 8 గంటలకు ఒకషిఫ్టు చొప్పున కార్మికులు ఉంటారు. ఇక్కడ మాత్రం ఓ కాంట్రాక్టర్(గతంలో కూడా ఇతడే) 23 మంది కార్మికులతో పనిచేయిస్తున్నారు. పనుల కోసం ఈ కాంట్రాక్టర్ వద్దకు పాలమూరు, వరంగల్ జిల్లాల నుంచి కార్మికులు వచ్చారు. పనుల్లో చేరిన తర్వాత 24 గంటలు పనిచేయాలని చెప్పడంతో కార్మికులు అవాక్కయ్యారు.



## బిఎస్పి మర్రిగూడ మండల అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్య

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్ లో, శనివారం బహుజన సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన, ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపర్తి ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, విశిష్ట అతిథులుగా రవీందర్ నాయక్, లింగంపల్లి యాదగిరి పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, రాబోయే కార్యాచరణపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులుగా, నాగిళ్ల మారయ్యను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఐతరాజు, అభయంధర్ బొట్ట శివ, నాగిళ్ల మారయ్యకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగిళ్ల మారయ్య మాట్లాడుతూ..బహుజన సమాజ నిర్మాణం కోసం అవిరళంగా పనిచేస్తానని, ప్రజల సమస్యలపై తనవంతు కృషి చేసి పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వినాయక బజాజ్ టూ వీలర్ షోరూంను ప్రారంభించిన కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్



**ఎల్బీనగర్ జులై 12 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ చౌరస్తా వద్ద వినాయక బజాజ్ టూ వీలర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని షోరూంను ప్రారంభించిన కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు రవీంద్ర కుమార్, లాల్ ప్రసాద్ ను పవన్ కుమార్ అభినందిస్తూ, వారి వ్యాపారం నిరంతరం అభివృద్ధి చెందాలని, మరింత మంది వినియోగదారుల ఆదరణను పొందాలని ఆకాంక్షించారు. నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థ మరిన్ని విజయాలను సాధించాలని, ప్రజలకు విశ్వసనీయమైన సేవలను అందించాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాత్రు నాయక్, షోరూం నిర్వాహకుల కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు వగ్గల సుందర్ నారాయణ, వెంకట్ రెడ్డి, కొత్త తిరుమల పాల్గొన్నారు.



# అర్హత కలిగిన అందరి ఓటును, ఓటరు జాబితాలో ఉండేలా నాయకులు కృషి చేయాలి

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ జులై 12 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తమ నివాసంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు ముందుగానే మన నియోజకవర్గ పరిధిలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించడం జరిగింది అని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది అని, దానిలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాయకులకు సూచించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల కోసం అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత ఎన్నికల అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ?

## బల్కంపేటలో ఏడంతస్తుల బోనం

**అద్భుత విన్యాసాలతో ఆకట్టుకున్న రామచంద్రయ్య**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** నగరంలో ఆషాఢ బోనాల సందడి ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాల సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో రామచంద్రయ్య అనే భక్తుడు ఏడంతస్తుల భారీ బోనాన్ని ఎత్తి తన అపారమైన భక్తిని చాటుకున్నాడు. కేవలం తలపై బోనం ఎత్తడమే కాకుండా, తన అద్భుతమైన శారీరక శక్తులతో, కఠినమైన విన్యాసాలు చేసి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. అమ్మవారికి బోనం సమర్పించే క్రమంలో తన దేహదారుఢ్యంతో చేసిన సాహసకృత్యాలు భక్తులను విశేషంగా అబ్బురపరిచాయి. ఏడంతస్తుల బోనాన్ని అవలీలగా మోస్తూ ఆయన ప్రదర్శించిన ప్రతిభ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రయ్య ప్రదర్శించిన ఈ అద్భుత భక్తికి, సాహసాలకు ముగ్ధులైన తోటి భక్తులు ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు.



# న్యాయరంగంలో మరో యువ ప్రతిభ..!!

- బీజేపీ సీనియర్ నాయకులు, హిందూ ధర్మ పరిరక్షకులు ఎంఆర్ యాదవ్ కుమార్తెకు అభినందనల వెల్లువ
- అధికారికంగా ఎన్రోల్మెంట్ పూర్తి
- గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ప్రముఖుల హర్షం



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** న్యాయరంగంలో మరో యువ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. బీజేపీ సీనియర్ నాయకులు, హిందూ ధర్మ పరిరక్షకులుగా గుర్తింపు పొందిన ఎంఆర్ యాదవ్ కుమార్తె ములుకల రజిత యాదవ్ హైకోర్టు న్యాయవాదిగా అధికారికంగా ఎన్రోల్మెంట్ పొందడం పట్ల గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. న్యాయ విద్యను క్రమశిక్షణతో పూర్తి చేసిన రజిత యాదవ్, తన పట్టుదల, అంకితభావం, నిరంతర కృషితో హైకోర్టు న్యాయవాదిగా అధికారిక గుర్తింపు పొందడం కుటుంబానికే కాకుండా గ్రామానికి కూడా గర్వకారణంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. చదువుతో పాటు విలువలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగిన ఆమె యువతకు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. హైకోర్టు న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ పొందిన సందర్భంగా గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, స్నేహితులు, బంధువులు రజిత యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె న్యాయవాద వృత్తిలో నిజాయితీ, నిబద్ధతతో సేవలందిస్తూ పేదలు, బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న ప్రస్తుత తరుణంలో న్యాయరంగంలో కూడా రజిత యాదవ్ వంటి యువతులు ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆమె భవిష్యత్తులో సీనియర్ న్యాయవాదిగా, న్యాయరంగంలో విశిష్ట గుర్తింపు పొందాలని, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. రజిత యాదవ్ సాధించిన ఈ విజయంతో ఎంఆర్ యాదవ్ కుటుంబంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఆమెను ఘనంగా అభినందించారు. గ్రామ ప్రజలు కూడా ఈ విజయాన్ని తమ గ్రామ గౌరవంగా భావిస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ యాదవ్ మాట్లాడుతూ, తమ కుమార్తె సాధించిన ఈ విజయం దేవుడి ఆశీస్సులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం ఫలితమని పేర్కొన్నారు. ఆమె న్యాయరంగంలో నిష్పక్షపాతంగా, న్యాయం కోసం పనిచేస్తూ సమాజానికి ఉపయోగపడే సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# పేదల సొంతింటి కల.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం
- ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా

**చౌటుప్పల్, జూలై 12, క్రైమ్ మిర్రర్ :** నిరుపేదల సొంతింటి కల.. నిజం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో ఊదరి సుశీల – గోపాల్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ.. నిరుపేదలకు సొంత ఇంటి కల, కలగా ఉండకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ప్రవేశ పెట్టిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైందన్నారు. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకొని ఊదరి సుశీల – గోపాల్ దంపతులు గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. గృహప్రవేశం చేసిన అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రాచకొండ వెంకటేశం, చెన్నోజు విజయ్ చారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊదరి నర్సింహ, ఊదరి స్వామి, ఊదరి రవి, ఐతరాజు శ్రీకాంత్, వల్లబోతు నరేష్, కొంతం మధు, జంగం సందీప్, వల్లబోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కూరెళ్ళ నరసింహాచారికి జ్యోతిష ఆచార్య అవార్డ్ ప్రదానం.



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఈశ్వర నారాయణ ఆస్ట్రో రీసర్చ్ అకాడమీ చీరాల, తృతీయ వార్షికోత్సవం ఆదివారం జరిగిన సందర్భంగా జ్యోతిష పరిశోధకులు,గాంధీ గుడి పూజారి కూరెళ్ళ నరసింహాచారి కి "జ్యోతిష ఆచార్య" అవార్డ్ ప్రదానం చేశారు. కూరెళ్ళ నరసింహాచారి జ్యోతిష శాస్త్రంలో నిరంతరం పరిశోధన చేస్తూ జ్యోతిష శాస్త్రం యొక్క ప్రాధాన్యత కలిగిస్తున్నందుకు జ్యోతిష ఆచార్య అవార్డ్ తో ఈశ్వర నారాయణ ఆస్ట్రో రిసర్చ్ నిర్వహాకులు ఆయనను సత్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు అందోజు నాగభూషణము, గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్,పురోహితులు నాగార్జున సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ నాయకులు పంతంగి మదనాచారి,ఆచార్య కూరెళ్ళ గ్రంథ పాలకులు తాటిపాముల స్వామి,గాంధీ గుడి మరొక పూజారి చోల్లేటి పవన్ కుమారాచార్యులు తదితరులు కూరెళ్ళ నరసింహాచారిని అభినందించారు.

# డ్రగ్స్ తో యువత శక్తిని నిర్వీర్యపరచాలన్న శక్తులను తరిమికొట్టాలి : అనిల్ కుమార్ యాదవ్




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** డ్రగ్స్ తో భారతదేశ యువత శక్తిని నిర్వీర్య పరచాలని చూసే శక్తులను తరిమికొట్టాలని మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. జిహెచ్ఎంసి 59వ డివిజన్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ టీకేఆర్ బస్టాండ్ ప్రాంతంలో టీం యువ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు అచ్యుతానంద ఆధ్వర్యంలో త్రీ కే రన్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని 200 మంది యువతతో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేసే పోలీసు వ్యవస్థకు మద్దతుగా యువత కూడా ముందుకు వచ్చి డ్రగ్స్ నిర్మూలన కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్ అవేర్నెస్ వింగ్ ఈగల్ ఫోర్స్ హైదరాబాద్, మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్, ఎస్సై పవన్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భజన మండలి బృందానికి 25 వేలు అందజేసిన సర్పంచ్ రమాదేవి



**మునుగోడు క్రైమ్ మిర్రర్, జులై 12 :** మునుగోడు మండల కేంద్రంలో ఆధ్యాత్మిక రంగానికి, మహిళల భజన బృందాలకు అండగా నిలుస్తూ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ తన ఉదారతను చాటుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ మహిళా భజన మండలి బృందానికి ఆమె 25,000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ.. గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించడానికి, మహిళలు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తమ భజన మండలికి ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించినందుకు గాను భజన మండలి సభ్యులు, నిర్వాహకులు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


# సింగరేణికి తాడిచర్ల-2 కోల్ బ్లాక్..చారిత్రాత్మక నిర్ణయం..!!

- సింగరేణి బలోపేతానికి కేంద్రం కీలక నిర్ణయం
- తాడిచర్ల-2 కోల్ బ్లాక్ సింగరేణికి కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు
- భారీగా తరలిరావాలని కార్యకర్తలు, కార్మికులకు రాంశెట్టి మనోజ్ పిలుపు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తాడిచర్ల కోల్ బ్లాక్-2ను సింగరేణి సంస్థకు కేటాయించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర బొగ్గు ు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, అలాగే ఈ కేటాయింపు కోసం కృషి చేసిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ తాడిచర్ల-2 కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం భూపాలపల్లి జిల్లా, మంథని నియోజకవర్గ ప్రజలకు ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ నిర్ణయంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రాంత అభివృద్ధికి దోహదపడే ఈ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కోల్ బ్లాక్ కేటాయింపు కోసం నిరంతరం కృషి చేసిన మంథని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. వారి కృషి ఫలితంగానే ఈ లక్ష్యం నెరవేరిందని అన్నారు. అలాగే ఈ నెల 14వ తేదీన తాడిచర్లలో జరగనున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, యువత, సింగరేణి కార్మికులు, ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆకుల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, బొల్లం కిషన్, ఉపాధ్యక్షుడు అంకరి రాజేందర్, సూరం మహేష్ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు చాగర్ల రవీందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగెల వెంకటేష్, కొక్కు రాకేష్, పోషన్న, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## దత్తాత్రేయ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్) :** కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదివారం రాంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని దత్తాత్రేయ కు అందజేశారు. మీడియా రంగం, జర్నలిజం వృత్తి పరిస్థితులు, యూనియన్ కార్యకలాపాలు తదితర విషయాలపై కొద్ది సేపు చర్చించడం జరిగింది. దత్తాత్రేయ ను కలిసిన వారిలో సంఘం నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.



## సర్ సందేహాలను నివృత్తి చేస్తున్న హెల్ప్ డెస్క్

**బి ఎల్ ఓ ల సేవలను కొనియాడుతున్న ఓటర్లు**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా సాగేలా చూడడంలో హెల్ప్ డెస్క్ పాత్ర అత్యంత కీలకమని ఎన్యుమరేషన్ ఫామ్ నింపడంలో వీరి సహాయం కీలకంగా మారిందని మీర్పేట్ లోని సత్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో పాల్గొన్న ప్రజలు తెలుపుతూ అధికారులు ఆదివారం నాడు కూడా వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. సత్యం స్కూల్లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో స్థానిక ప్రజలు తమ ఎన్యుమరేషన్ ఫామ్ తీసుకొని వచ్చిన వారికి వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఎన్యుమరేషన్ ఫామ్ నింపే ప్రక్రియను సులభతరంగా నిర్వహించారు. హెల్ప్ డెస్క్ లో బిఎల్వోలు సరిత, వైశాలి, సబిత, తరుణ్, జాహ్నవి, ప్రియాంక, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న ప్రజాదరణ : అందెల శ్రీరాములు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బిజెపి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ సర్కిల్ ప్రశాంతి హిల్స్ డివిజన్ లోని జనప్రియ నగర్ మరియు అయోధ్య నగర్ కాలనీవాసులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు కాలనీ వాసులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దేశాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దుందిగల్ 2 బిహెచ్ కే సముదాయంలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**కుత్బుల్లాపూర్, జులై 12 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుందిగల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ సముదాయం లో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ హాజరై వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్ స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, దొంతి మహేష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పటాన్‌చెరు బీఆర్ఎస్ గడ్డ.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే: హరీష్ రావు






**ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి..**

**రెండు లక్షల సభ్యత్వాన్ని కేసీఆర్‌కు బహుమతిగా అందిస్తాం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 12:** పటాన్‌చెరు బీఆర్ఎస్‌కు కంచుకోట అని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎస్ఐఆర్ మరియు బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అంశాలపై పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ, ఆటోలు, జీపులతో ఘన స్వాగతం పలికాయి. జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో పటాన్‌చెరు పట్టణం గులాబీమయంగా మారింది. సభలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఎన్నికలకు ఇంకా రెండున్నర సంవత్సరాల సమయం ఉన్నప్పటికీ పటాన్‌చెరు ప్రజలు, పార్టీ శ్రేణులు ఇచ్చిన అపూర్వ స్వాగతం బీఆర్ఎస్‌పై ప్రజల ఆదరణకు నిదర్శనమన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలను గెలుచుకుని యావత్ తెలంగాణ దృష్టిని పటాన్‌చెరు వైపు మళ్లించారని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, స్కామ్‌ల ప్రభుత్వం స్థానంలో మళ్లీ సంక్షేమ పథకాల ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని విమర్శించారు. సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన సహాయం అందించలేదని ఆరోపించారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన పటాన్‌చెరు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఇప్పటికీ ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ అంశంపై బూత్ స్థాయి నుంచి అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి ఓటును రక్షించేందుకు పార్టీ శ్రేణులు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. త్వరలో చేపట్టనున్న బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రెండు లక్షల సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ అధినేత కేసీఆర్‌కు బహుమతిగా అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, టీజీఐఐసీ మాజీ చైర్మన్ బాలమల్లు, బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మా అభిమాన నాయకునికి హృదయపూర్వక అభినందనలు

**ఆత్మకూరు(ఎం),జూలై12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఆదివారం రోజు మండల కేంద్రంలో ఓర్పుకు నిలువెత్తు నిదర్శనం నిజాయితీకి చిరునామా సేవాభావానికి ప్రతిరూపం వివాదరహిత వ్యక్తిత్వంతో, ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రియ నాయకుడు యాస లక్ష్మారెడ్డి ప్యాక్స్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పాశం అనంతరెడ్డి,మండల కాంగ్రెసు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్ధులు,నాయకులు బత్తిని ఉప్పలయ్య,చెరుకు శ్రీనివాస్ గౌడ్ ల సమక్షంలో యువజన కాంగ్రెస్ నాయకులు మొలుగూరి రాజు,మల్లం మణిదీప్,జిల్లాల పూర్ణచందర్ రెడ్డి,యాస సుభాష్ రెడ్డి,గడ్డం హరీష్, చెపురి సాయి,పైళ్ళ మహేశ్ లు మరియు శ్రేయోభిలాషులు మోలుగూరి కర్ణాకర్,ఆరె వెంకన్న,యాస కిరణ్ లు కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని మరింత నిలబెట్టుకుంటూ,రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందించి,సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని,మీ సేవా ప్రస్థానం మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని, ప్రజల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.



## రోజు వారి జీవితంలో వ్యాయామం ఒక అలవాటుగా మారాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలో గల బడంగ్ పేట్ డివిజన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సహారా హాస్పిటల్ మరియు ధర్మశాస్త్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తద్వారా ముందస్తుగా మనకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే గుర్తించి సరైన విధంగా శస్త్ర చికిత్స తీసుకున్నట్లయితే జబ్బుల బారిన పడకుండా ఉంటామని అన్నారు. అదేవిధంగా రోజు వారి జీవితంలో వ్యాయామాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. సహారా హాస్పిటల్ మరియు ధర్మశాస్త్ర ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం




శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, నయన చారి, పెద్దబావి బాబు, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి, బద్దం రాము గౌడ్, భీమిడి చంద్రపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మీ. డా. ఎస్ నరేష్, బొక్క శ్రీను, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంగపల్లి వేదికగా రూ.358 కోట్ల విలువైన హ్యామ్(హెచ్ ఏ ఎం)పథకం బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



భారీ ర్యాలీ,ఘన స్వాగతం, విజయవంతమైన బహిరంగ సభ

**ఆత్మకూరు(ఎం),జూలై12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంగపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద సుమారు రూ. 358 కోట్ల నిధులతో హ్యామ్ (హెచ ఏ ఎం)పథకం కింద చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడి ప్రజలకు,రైతులకు,విద్యార్థులకు, వ్యాపార వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు రాయగిరి నుండి వంగపల్లి గ్రామం వరకు దాదాపు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో వాహనాలు, కార్యకర్తలు పాల్గొనడంతో మొత్తం మార్గం కాంగ్రెస్ పార్టీ జెండాలతో, నినాదాలతో మారుమోగింది. ప్రజలు రహదారుల వెంట నిలబడి నాయకులకు ఘన స్వాగతం పలికారు.ర్యాలీ





అనంతరం వంగపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి మరియు ఇతర ప్రజాప్రతినిధులకు స్థానిక నాయకులు,కార్యకర్తలు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు.డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు,పూల వర్షం మధ్య నాయకులను సభా వేదిక వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రహదారుల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మరిన్ని అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, పార్టీ శ్రేణులు, అధికారులు, మహిళలు, యువకులు, రైతులు, వేలాది మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సర్ ప్రక్రియ ప్రచారంలో వల్లపు సుభాన్ యాదవ్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి 57వ డివిజన్ నాదర్‌గుల్‌లో ఓటర్ నమోదు ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతను ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించడం, ప్రతి ఇంటికి వెళ్లి ఫారం-6, ఫారం-8లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుభాన్ యాదవ్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని, కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ ఇస్తుందని అందుకే అందరూ కాంగ్రెస్ జెండా కిందకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, మరాఠీ నర్సింగ్ రావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన యేల్మేటి అమరేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** రంగారెడ్డి జిల్లా పరిధిలోని జిహెచ్ఎంసి 62వ డివిజన్ బాలాపూర్ పరిధిలో పాత గ్రామంలో బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న సర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ తో మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారితో సమావేశమై జరిగే కార్యక్రమాన్ని పరిశీలించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రెటరీ యేల్మేటి అమరేందర్ రెడ్డి. బిఎల్ఓబి ఎల్ఏలు అందరిని సమన్వయపరిచి ఓటర్లతో ఏ విధంగా వివరించాలో అమరేందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎర్ర సుదర్శన్, వంగేటి మధుసూధన్ రెడ్డి, రావుల లింగం, మేకల కిరణ్, మేకల మహేందర్, యువ నాయకులు చింతకింది భాను, సాయి, సాయి ముదిరాజ్, దిలీప్, కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు అండగా రేవంత్ సర్కార్

డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలోని చేనేత వర్గాలకు అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ ను మరువ బోరని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీ సి సి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు.ఆదివారం చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో చేనేత సహకార సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో నిరాదరణకు గురైన చేనేత కార్మికుల జీవితాలలో మార్పు తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపిస్తున్న చొరవ అద్భుతమని ఆయన కొనియాడారు.52 కోట్ల చేనేత రుణమాఫీ, నేతన్నల భీమ పథకం , థ్రిఫ్ట్ ఫండ్ బకాయిలు,2000 వేల కోట్ల విలువైన చీరల పథకం, 3 కార్పొరేషన్స్, 13 సంవత్సరాలుగా నిర్వహించి చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించి అద్భుతాలు సృష్టించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని చేనేత వర్గాల పాలిట బంధువు అని కితాబు ఇచ్చారు . 2047 నాటికి "చేనేత రంగం స్వయం సమృద్ధి సాధించేలా తెలంగాణ సర్కార్ రూపొందించిన "ఫ్యూచర్ తెలంగాణ రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన తాటి రవీందర్, ఉపాధ్యక్షులుగా తాటి చిన్న ధనుంజయ , కార్యదర్శి తాటి చిన్న బాలరాములు, కోశాధికారి తాటి భావనరుషి, సభ్యులు బడుగు గిరిబాబు, పెండెం ధనమ్మ, తాటి కళావతి, తాటి నరసింహ, తాటి మహేష్ లను ఘన సన్మానించారు.



## పల్లెటూరి ప్రజలకు గుడ్ న్యూస్..
## పాముకాటుకు ఇకపై108లోనూ మందు!

**ఆత్మకూరు(ఎం),జూలై12/క్రైమ్ మిర్రర్:** పల్లెటూర్లో ప్రజలు ముఖ్యంగా రైతులకు ఎదురయ్యే ప్రమాదాల్లో ప్రముఖమైనది పాముకాటు.మన ప్రాంతాల్లో ఉండే అత్యంత విషసర్పాల్లో రెండు, మూడు రకాలే ఎక్కువగా మనకు ఎదురవుతుంటాయి. నాగుపాము,రక్తపింజరి, కట్లపాము ఈ మూడు పాముకాట్లే మనిషి ప్రాణాలను తీస్తుంటాయి. పాము కాటు వేసిన గంటలోపే ఆస్పత్రులకు వెళ్తే ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో మారుమూల గ్రామాల ప్రజలు సరైన సమయంలో ఆస్పత్రులకు వెళ్లలేక ప్రాణాలు కోల్పోతుంటారు. వారి కోసం ప్రభుత్వం ఇకపై 108లోనూ పాముకాటుకు మందును ఉంచింది.ప్రభుత్వం చేసిన ఈ కొత్త ఆలోచనతో ఎంతోమంది రైతులు, ప్రజలు సకాలంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఎవరికి ఏ సమయంలో ప్రమాదం జరిగినా కొద్ది క్షణాల్లోనే 108 అక్కడ ఉంటుంది. ఈ 108లో ఎక్కువగా యాక్సిడెంట్ కేసులే వస్తుంటాయి. దానికి సంబంధించిన మందులే ఉంటాయి. అత్యవసర చికిత్స చేసేందుకు అనుకూలమైన విధంగా 108 వాహనాలను సిద్ధం చేశారు. ఇకపై అందులో పాముకాటు మందు కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

## వళ్ళపు ఉప్పలయ్య పెద్ద కుమారుడు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని వచ్చి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),జూలై12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు వళ్ళపు ఉప్పలయ్య పెద్ద కుమారుడు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం ఇప్పల్లలో పెద్ది మల్లేశం దశదినకర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.





# ప్రభుత్వ జీవో అమలులో అధికారుల నిర్లక్ష్యం. : కేతూరి శివన్న

## రజకుల కోసం ప్రత్యేక షాపుల కేటాయింపు చేపట్టాలని బుద్దారం శివకుమార్ డిమాండ్

## కంచన్ పల్లి గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

**మహబూబ్ నగర్, జూలై 12(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులలో రజక మరియు నాయి బ్రాహ్మణులకు షాపులను కేటాయించాలని ప్రభుత్వం ఇప్పటికే జీవో నెం. 178 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో దీని అమలుకు అధికారులు మొండిచేయి చూపుతున్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా మొహమ్మదాబాద్ మండలం కంచన్ పల్లి గ్రామ రజక సంఘం అధ్యక్షులు జి.కృష్ణయ్య అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన గ్రామ సభకు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న , ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జలనీల నాగన్న,జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్,నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ,మండల అధ్యక్షులు రాములు రిటైర్డ్ టీచర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు కావస్తున్న. నేటికి రజకులకు అన్నీ విషయాలలో మొండిచేయి మాత్రమే మిగిలిందన్నారు. ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన రజక సామాజిక వర్గానికి ఇటువంటి జి .ఓ . లు కనీసం కొంత మందికైన మంచి జరుగుతుందని. ఎస్సీ, ఎస్టీలతో సమానంగా రజకులకు కూడా చదరపు అడుగుకు మార్కెట్ విలువ అనుసరించి అందులో 50% అద్దె నిర్ణయించేలా లేదా పక్కనే ఉన్న షాపుల అద్దెలో 50% (ఏది తక్కువైతే అది) అద్దె ప్రాతిపదికన షాపులు కేటాయించాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించినప్పటికీ, ఆ ఉత్తర్వులను అధికారులు అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే



స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 1 షాపును, మున్సిపాలిటీ పరిధిలో 3 షాపులను మరియు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో 5 షాపులను రజకులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ కేటాయింపులను చేపట్టి జీవోను అమలు చేయాలని, లేనిపక్షంలో రజక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గోపి రజక హెచ్చరించారు. గ్రామ సభకు హాజరైన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సతీష్, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,మహబూబ్నగర్ పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేష్ కుమార్,పట్టణ అధ్యక్షులు ఎస్ నాగరాజు,పట్టణ ఉపాధ్యక్షులు నర్సింహులు ,రాంపురం యాదయ్య, రిపోర్టర్ లక్ష్మణ్,చంద్రస్ పల్లి గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య, కంచన్ పల్లి గ్రామ నాయకులు బాల్ రాజ్,అంజిలయ్య, విష్ణువర్ధన్,నర్సిములు, రవీందర్, నర్సిములు, అంజిలయ్య, యాదయ్య,పెద్ద నర్సిములు, లలితమ్మ, బాలమ్మ, విజయలక్ష్మి, నర్సమ్మ, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ మలిదశ ఉద్యమకారులు జూలై 14న చలో హైదరాబాద్ కి పిలుపు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 12:** తెలంగాణ మలిదశ ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిల్లాల వారీ గుర్తింపు సమావేశం జూలై 14న హైదరాబాద్‌లోని తెలంగాణ అమర జ్యోతి ప్రాంగణంలో నిర్వహించనుంది. మలిదశ ఉద్యమకారులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించి, నలుగురు మంత్రులు మరియు ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ సందర్భంగా హత్నూర మండల ఉద్యమకారుల సంఘం ఉపాధ్యక్షులు భట్టు మారుతి రాజు మాట్లాడుతూ, హత్నూర మండలానికి చెందిన మలిదశ ఉద్యమకారులందరు జూలై 14న జరిగే సమావేశానికి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభించే అవకాశం ఉన్నందున, మండలంలోని ఉద్యమకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## చెన్నారం గ్రామంలో దొంగల హల్చల్

### ఇంట్లో చోరీ, వెండి నగలు-డబ్బు అపహరణ పోలీసుల విచారణ

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో చోరీ ఘటన కలకలం రేపింది. పట్టా పగులు దొంగలు ఒక ఇంట్లో పడి వెండి నగలు, నగదును ఎత్తుకెళ్లారు.చెన్నారం గ్రామంలోని పాండవచెలక రోడ్డు ప్రక్కననివాసం ఉంటున్న షేక్ నసర్ బీ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఇంట్లోకి చొరబడిన దొంగలు అల్మారాలను పగలగొట్టి వెండి నగలు, నగదును దోచుకెళ్లినారు సమాచారం అందుకున్న వెంటనే నేలకొండపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. వేలిముద్రల నిపుణులు ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై బాధితులు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చుట్టుపక్కల సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఈ చోరీతో గ్రామంలో భయాందోళన నెలకొంది. పోలీసులు రాత్రి పూట గస్తీ పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# నూతన కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి జూలై12 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన వల్లపురెడ్డి భాను ప్రకాశ్ రెడ్డి నూతనంగా నిర్మించిన వి.ఏ. కన్వెన్షన్ హాల్‌ను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ...పెబ్బేరు పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతూ విస్తరిస్తోందని, ఇలాంటి అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన మినీ కన్వెన్షన్ హాల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.కుటుంబ వేడుకలు, సామాజిక కార్యక్రమాలు, వివిధ శుభకార్యాలకు ఈ కన్వెన్షన్ హాల్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన సౌకర్యాలతో వి.ఏ. కన్వెన్షన్ హాల్‌ను నిర్మించిన వల్లపురెడ్డి భాను ప్రకాశ్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , కర్షక, వ్యవసాయ కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపు.**



**భువనగిరి,జూలై 12(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని , నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని, జాతీయ ఆహార భద్రత చట్ట సవరణలను విరమించుకోవాలనే డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 10 న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న " జైల్ భరో " కార్యక్రమంలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్, భువనగిరిలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో " జిల్లా సదస్సు " సిఐటియు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జల్లెల పెంటయ్య అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేస్తూ, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ సంపద సృష్టికర్తలైన కార్మికుల పైన, రైతుల పైన, వ్యవసాయ కూలీలపై భారాలు మోపుతుందని విమర్శించారు. గ్రామీణ పేదలకు బువ్వ పెట్టే ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి విబిజి రామ్ జీ చట్టం తెచ్చి కూలీల పొట్టగొడుతుందని అన్నారు. ఈ చట్టం వల్ల గ్రామీణ పేదల ఉపాధి అవకాశాలు తగ్గి, మళ్లీ వలస బాటలు పట్టే పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. డిమాండ్ ఆధారంగా పని లేకుండా కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మరోపక్క పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని దీనివల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు మరియు యూనియన్ పెట్టుకునే హక్కు కోల్పోతారని అన్నారు. ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని పని గంటలు పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్ సబ్సిడీలకు ముప్పు ఏర్పడే విధంగా, వ్యవసాయం దెబ్బ తినే విధంగా విద్యుత్ సవరణ బిల్లు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చారని దీనివల్ల పేదలకు, రైతులకు ఇస్తున్న సబ్సిడీలు ఎత్తివేయబడతాయని ప్రవేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విత్తన సవరణ చట్టం తెచ్చి రైతాంగంపై పెద్ద ఎత్తున భారాలు మోపుతున్నారని అన్నారు. ఈ విత్తన సవరణ వల్ల నకిలీ లేదా నాసిరకం విత్తనాల వల్ల పంట నష్టపోతే కంపెనీల బాధ్యత లేకుండా పోయి రైతాంగం నష్టపోతారని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్ కంపెనీల గుత్తాధిపత్యం కోసం మోడీ ప్రభుత్వం ఇలాంటి నాటకాలు ఆడుతుందని అన్నారు. పేదలకు బువ్వ పెడుతూ ఎంతో ఉపయోగపడుతున్న జాతీయ ఆహార భద్రత చట్టాన్ని కూడా మార్చడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇప్పటివరకు అంత్యోదయ అన్న యోజన కింద పేద కుటుంబాలకు నెలకు 35 కిలోల బియ్యం ఇచ్చే దానిని మార్చి కేవలం ఆ కార్డు ఉన్న ఒక్కొక్క వ్యక్తికి 7 కిలోలు ఇస్తానని చెప్పడం చాలా దారుణమని అన్నారు. చట్టం వల్ల పేదోడి నోటికాడి బువ్వను మోడీ ప్రభుత్వం గుంజుకుంటుందని విమర్శించారు ఈ విధంగా అనేక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ " జైల్ భరో " కార్యక్రమంలో ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వెంకట్రాములు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మూడు సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్స్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి పాండు, సిరుపంగి స్వామి, జూకంటి పౌల్, సల్లూరి కుమార్, మాయ కృష్ణ , కోట రామచంద్రారెడ్డి , కందాడి సత్తిరెడ్డి , ఫైళ్ల యాదిరెడ్డి, గొరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేష్ , మంచాల మధు, బొడ్డు కిషన్, ర్యాకల శ్రీశైలం,బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా కుమ్మర సంగం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**అధ్యక్షులు సూగురు రాములు ప్రధాన కార్యదర్శిగా,సూర్యవంశం పరుశరాముడు**



**వనపర్తి జూలై 12 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు ప్రధాన కార్యదర్శి దయానందు పిలుపు మేరకు వనపర్తి జిల్లా కుమ్మర సంఘం స్టీరింగ్ కమిటీ నాయకులు బుద్దారం నరసింహ, బొడ్డుపల్లి నరసింహ. బొడ్డుపల్లి వెంకటేష్. వనపర్తి టౌన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటయ్య , కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం రోజు జిల్లా కేంద్రం ప్రవేట్ హాల్ సముదయ ములో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈసమావేశంలో 14 మండలాల,అధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు కోశాధికారులు, ప్రధాన కార్యదర్శి లు,కుమ్మర సంఘం నాయకుల అభిప్రాయంతో జిల్లా అధ్యక్షులుగా, సూగురు రాములు. ప్రధాన కార్యదర్శిగా సూర్యవంశం పరుశరాముడు. గౌర అధ్యక్షులుగా సూర్యవంశం వెంకటస్వామి, కోశాధికారు లుగా సూర్యవంశం. శ్రీనివాసులు ,గుణగంటి స్వామి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వనపర్తి,జిల్లా ఉపాధ్యక్షులుగా, వైయస్ రాజశేఖర్, సూగురు నరేందర్,కోట య్య,శేఖర్ మాసన్న, గోవిందు ఏకగ్రీవంగా నియమించారు. నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు, సందర్భంగా మాట్లాడుతూ,, ప్రతి నిత్యం వహిస్తున్నటువంటి కుమ్మరి కులస్తులం ఉండి అందరం ఐఖ్యత లేకపోవడం వల్ల కుమ్మరి కులం వెనుకబడిందన్నారు..ఇనాటి వరకు జిల్లా బాడిలో కుమ్మర కుల సంఘం భావనము లేకపోవడం బాధకారమన్నారు, జిల్లా లో.అందరు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు .జిల్లా యువజన అధ్యక్షులు 14 మండలాల అభిప్రాయం తీసుకొని జిల్లా యువజన అధ్యక్షులుగా ఏర్పాటు చేసుకోవడం కోసం సంసిద్ధం కావాలని 14 మండలాల అధ్యక్షులకు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటే మండల స్థాయితో పాటు జిల్లా స్థాయి వరకు కుల సంఘాన్ని అభివృద్ధిలో నడిపిస్తామన్నారు రాజకీయ రంగంలో రెడ్లు, దొరలు, పాలిస్తున్నారంటే, మన కుమ్మరి కులస్తులు ఎ ఒక్కరికి ఐక్యత లేకపోవడం వల్ల రాజకీయ రంగంలోకి వెళ్లలేకపోతున్నాం . ఒకరికొకరు తోడై ఇప్పటికైనా కుల బంధువులు గ్రామస్థాయి నుండి మండల, జిల్లా స్థాయి వరకు కలిసిమెలిసి ఉండాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుమ్మర ఫెడరేషన్ చైర్మన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర స్థాయి కమిటీ అధ్యక్షులు నడికుడి జయంత్ రావు దృష్టికి తీసుకెళ్లి కుమ్మరి కుల బంధువుల రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి కుమ్మరుల గణనీయంగా పెరిగిందని,ఈ రాష్ట్ర ప్రభుత్వంకు గుర్తుచేసేలా చట్టసభలో కుమ్మర్లు చాటి చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో 14 మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గౌరవ అధ్యక్షులు కోశాధికారులు నూతనంగానికైనటువంటి, జిల్లా బాడీలో ప్రచార కార్యదర్శిలు, కార్యదర్శులు, మీడియా ఇన్చార్జి ఎలక్ట్రాన్ మీడియా, ప్రింట్ మీడియా మిత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు